# కుంభవృష్టి వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**అచ్చంపేట డి.ఎస్.పి పల్లె శ్రీనివాస్**



నాగర్ కర్నూల్ అక్టోబర్ 29( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)తుఫాను కారణంగా గత 24 గంటల నుండి అచ్చంపేట సబ్ డివిజన్ పరిధిలోని కురుస్తున్న భారీ కుంభవృష్టి వర్షాల కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండే సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని డీఎస్పీ పల్లె శ్రీనివాస్ సూచించారు. తుఫాన్ కారణంగా డివిజన్లోని ఆయా గ్రామాల్లో వాగులు, వంకలు వరద నీటితో ఉదృతంగా ప్రవహిస్తున్నాయని తద్వారా అవసరమైతే తప్ప ప్రజలు ఇండ్ల నుండి బయటికి వెళ్లవద్దని సూచించారు. పాత మట్టి ఇండ్లలో ఉండవద్దని వాటిని కాలి చేసి సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని సూచించారు. అచ్చంపేటకు ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రధాన రహదారులు వరదనీటితో ఉధృతంగా ప్రవహిస్తున్నాయని వరద లో వెళ్లేందుకు సాహసించవద్దని వాహనదారులకు, ప్రయాణికులకు సూచించారు.




ప్రజాజ్యోతి

మహబూబ్‌నగర్

నాగర్‌కర్నూల్ వనపర్తి

జోగులాంబ నారాయణపేట

గురువారం 30 అక్టోబర్ 2025 పేజీలు : 10




# నారాయణపేట కొడంగల్ ప్రాజెక్టుతో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్వీర్యం

- జిల్లా కాంగ్రెస్ ఎమ్మెల్యేలది వింత తీరు
- ఆల్మట్టి ఎత్తు పెంచితే కృష్ణ కాలువల్లో క్రీడలు ఆడాల్సిందే
- కర్వేన ప్రాజెక్టు పూర్తి చేసి ఏదులకు నీటి సరఫరా ప్రారంభించాలి
- ఉదండాపూర్ బాధితులకు 25 లక్షల పరిహారం చెల్లించాలి
- ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించి పేద విద్యార్థులకు చేయుతనివ్వాలి
- తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

మిగతా 2లో

కొడంగల్ నారాయణపేట్ ఎత్తిపోతల పథకం వల్ల రాష్ట్ర ముఖ్యమంత్రి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారని తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. బుధవారం పట్టణంలోని సుదర్శన్ గార్డెన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కృష్ణా నదిపై కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి ప్రాజెక్టు ఎత్తు పెంచడం వల్ల రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు.

ఆల్మట్టి ప్రాజెక్టు నుంచి రాష్ట్రం వరకు ఉన్న కృష్ణా కాలువలు నీరు లేక ఒట్టిపోయి క్రికెట్ ఆడే పరిస్థితులు నెలకొంటాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహబూబ్ నగర్ జిల్లాలోని ఇద్దరు ఎమ్మెల్యేల పరిస్థితి విచిత్రంగా ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రినే ధిక్కరించేలా వారి ప్రకటనలు ఉండడం ముఖ్యమంత్రి గమనించాలని కోరారు.

# మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న రాష్ట్ర ప్రభుత్వం

**మంత్రి వాకిటి శ్రీహరి**

మహబూబ్ నగర్ అక్టోబర్ 29 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )

చేపల పెంపకం ద్వారా మత్స్యకారుల కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపి ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్నామని రాష్ట్ర మత్స్య, పాడి, పశు సంవర్ధక యువజన సర్వీసులు క్రీడలు శాఖ మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. చేపల పెంపకం ద్వారా మత్స్యకారుల కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపి ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్నామని రాష్ట్ర మత్స్య, పాడి, పశు సంవర్ధక యువజన సర్వీసులు క్రీడలు శాఖ మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు.

మిగతా 2లో





# నారాయణపేట కొడంగల్ ప్రాజెక్టుతో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్వీర్యం

**మహబూబ్ నగర్ అక్టోబర్ 29 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** కొడంగల్ నారాయణపేట్ ఎత్తిపోతల పథకం వల్ల రాష్ట్ర ముఖ్యమంత్రి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నారని తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. బుధవారం పట్టణంలోని సుదర్శన్ గార్డెన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కృష్ణా నదిపై కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి ప్రాజెక్టు ఎత్తు పెంచడం వల్ల రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ఆల్మట్టి ప్రాజెక్టు నుంచి రాష్ట్రం వరకు ఉన్న కృష్ణా కాలువలు నీరు లేక ఒట్టిపోయి క్రికెట్ ఆడే పరిస్థితులు నెలకొంటాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహబూబ్ నగర్ జిల్లాలోని ఇద్దరు ఎమ్మెల్యేల పరిస్థితి విచిత్రంగా ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రినే ధిక్కరించేలా వారి ప్రకటనలు ఉండడం ముఖ్యమంత్రి గమనించాలని కోరారు. జడ్చర్ల ఎమ్మెల్యే నవాబ్ పేట్ మండలంలో ని కొల్లూరును 24 గంటల్లో మండల కేంద్రంగా మారుస్తారని ప్రకటించి పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేయడం మంచిది కాదన్నారు. ఈ ఎమ్మెల్యే చాలా విచిత్రంగా ఉంటాడని విమర్శించారు. ఉదండాపూర్ నిర్వాసితులకు ప్రభుత్వం మెరుగైన పరిహారం చెల్లించాలని కోరారు. ఎమ్మెల్యేలు ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలి కానీ బిఆర్ఎస్ పై స్టంట్ లు వేయడం సరి కాదన్నారు. ఉదండాపూర్ ప్రాజెక్టును పూర్తి చేయాలన్నారు. దేవరకద్ర నియోజకవర్గం లోని కర్వెన ప్రాజెక్టును పూర్తిచేసి ఏదుల ప్రాజెక్టుకు నీటి సరఫరా చేసి రైతులందరికీ సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాజెక్టుల కు ఉన్న రోడ్లను పూర్తి చేయకుండా ఎమ్మెల్యే మరో మార్గం వేసి ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారని మండిపడ్డారు. ఈ ప్రాజెక్టుకు రెండు మార్గాలు నిర్మాణం చేస్తున్నప్పటికీ అవేవీ కూడా ప్రజలకు అందుబాటులోకి రాకుండా మధ్యలో నిలిచిపోయాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫీజు రియంబర్స్మెంట్ ను వెంటనే చెల్లించి నిరుపేద కుటుంబ విద్యార్థులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. మహిళలకురూ .2500 పథకం ఏమైందని తులం బంగారం మర్చిపోయారా అంటూ ప్రభుత్వంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ రెండు పథకాలపై ఎక్కడికి వెళ్ళినా మహిళా సోదరీమణులు ప్రభుత్వాన్ని నిలదీయాలని అంటున్నారన్నారు. మహబూబ్ నగర్ నిరుద్యోగుల పక్షాన ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటలను ప్రభుత్వం చివరిగింజ వరకు కొనుగోలు చేయాలని కోరారు. బీసీ రిజర్వేషన్ల కోసం జిల్లాలో పనిచేస్తున్న నాయకులను ఆమె అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లపై అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. రాజకీయ నేపథ్యం లేని కుటుంబాల నుంచి యువకులు రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. పాలమూరు బిడ్డనని గొప్పలు చెప్పుకుంటున్నారు రేవంత్ రెడ్డి మహబూబ్ నగర్ అభివృద్ధికి ఏం చేశారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా ఉంటూ జిల్లాలో ఎన్నిసార్లు పర్యటించారు అండర్ డ్రైనేజీ వ్యవస్థ కూడా ఏర్పాటు చేయలేకపోయారని విమర్శించారు. అసలు ముఖ్యమంత్రి జిల్లాకే రావడం లేదన్నారు. మహబూబ్ నగర్ లో ఇప్పటికి మూడు రోజులకు ఒకసారి తాగునీటి సరఫరా జరుగుతుందంటే దారుణంగా ఉందన్నారు. మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వం లక్షల కోట్లు అప్పులు తీసుకొచ్చి ఏం చేస్తుందో అర్థం కావడం లేదని అనడం ఆయన కాంగ్రెస్ లో ఉన్నారా లేక బీజేపీతో ఉన్నారా అనేది ఆయనకే తెలవాలని ఈ వ్యాఖ్యలను ముఖ్యమంత్రి గమనించాలన్నారు. గత ప్రభుత్వం పెట్టిన ఆస్పత్రులను ఈ ప్రభుత్వం నడపలేకపోతుందని ఎద్దేవ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అందక ప్రజలు మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రంగారెడ్డి గూడా రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో విద్యార్థి మరణం పట్ల ఇప్పటివరకు విచారణ జరగడం లేదని ఆరోపించారు. కష్టపడి తెచ్చుకున్న తెలంగాణను ఆగం కాకుండా కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రభుత్వం చేసే తప్పిదాలను ప్రశ్నించేందుకు తెలంగాణ జాగృతి జనం బాట పట్టిందన్నారు. తండాలను గ్రామపంచాయతీలుగా మార్చుకున్నప్పటికీ వాటి అభివృద్ధి మాత్రం జరగటం లేదన్నారు.

# మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న రాష్ట్ర ప్రభుత్వం

## మంత్రి వాకిటి శ్రీహరి

**మహబూబ్ నగర్ అక్టోబర్ 29 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** చేపల పెంపకం ద్వారా మత్స్యకారుల కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపి ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్నామని రాష్ట్ర మత్య, పాడి, పశు సంవర్ధక యువజన సర్వీసులు క్రీడలు శాఖ మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. ఎ

ఈ సందర్భంగా కోయిల్ సాగర్ ప్రాజెక్ట్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో మత్స్య సంపద అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం 123 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. 94 కోట్ల రూ లతో 88 కోట్ల చేప పిల్లలను రాష్ట్రం లోని 26000 చెరువుల్లో, 29 కోట్ల రూ.లతో 300 చెరువులలో 10 కోట్ల రొయ్యలను వంద శాతం సబ్సిడీతో వదలు తున్నట్లు తెలిపారు. చేపల పెంపకం తో మత్స్య రంగం పై ఆధారపడ్డ 5 లక్షల మత్స్య కారుల ఆర్థిక అభివృద్ధి, జీవనోపాధి కలుగనున్నట్లు తెలిపారు. మక్తల్, నారాయణ పేట, దేవరకద్ర నియోజకవర్గాలను అబివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. దేవరకద్ర నియోజకవర్గం ను మొదట అభివృద్ధి కి మక్తల్ నియోజకవర్గం తో పాటు ప్రాధాన్యత నివ్వనున్నట్లు తెలిపారు. గత పాలకులు 10 సంవత్సరంలలో చేప పిల్లల ఉత్పత్తి పై దృష్టి పెట్టలేదని అన్నారు. రాష్ట్ర క్యాబినెట్ లో మొట్ట మొదటి సారి ముదిరాజ్ నైన తనకు మంత్రి పదవి ఇచ్చారని అన్నారు.

తాను క్యాబినెట్ మంత్రి అయిన తర్వాత మత్స్య శాఖకు ఆర కొర గా కేటాయించిన బడ్జెట్ పెంచాలని అడిగిన వెంటనే 123 కోట్ల రూ.లు చేపల ఉత్పత్తి కి కేటాయించారని, రాష్ట్ర ముఖ్యమంత్రి కి కృత్ఞతలు తెలిపారు. చెరువుల్లో చేపలు వేయడం తో పాటు చేపల సంఖ్య, చేపల రకాలు, సైజు, మత్స్య సహకార సంఘం అధ్యక్షులు, డైరెక్టర్ లు, అధికారి పేర్లు, ఫోన్ నెంబర్లతో బోర్డు ను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

దేవరకద్ర శాసన శాసనసభ్యులు ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయక గెలిచిన రెండు సంవత్సరాలలో సుమారు 500 కోట్ల రూపాయల వివిధ అభివృద్ధి పనులు చేపట్టారని తెలిపారు. గత పాలకుల హయాంలో విధ్వంసం అయిన రాష్ట్రంలో విద్యా, ఉద్యోగాలు, ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఇచ్చిన హామీలకు కట్టుబడి పని చేస్తున్నామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్లులోపు విద్యుత్ తో పాటు పేదలకు సన్నబియ్యం, రైతులకు రుణమాఫీ, రైతుబరోసా వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.

**వెనుక బడిన వ్యవసాయారాధిత**

దేవరకద్ర నియోజకవర్గంలో 270 కోట్ల రూ.ల రుణ మాఫీ చేసినట్లు తెలిపారు.నియోజక వర్గంలో 175 కోట్ల రూ.లతో 3600 ఇందిరమ్మ ఇండ్లు పేదలకు నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. రెండవ విడత లో 3600 ఇండ్లు మంజూరు కానున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం పాలకులు వరి వేస్తే ఉరి అన్నారని,కాంగ్రెస్ ప్రభుత్వం వరి ధాన్యం కు మద్దతు ధర తో పాటు క్వింటాల్ కు 500 రూ.లు సన్న బియ్యం కు అంద చేస్తున్నట్లు తెలిపారు. కుటుంబంలో

.ప్రతి ఒక్కరికి 6 కిలోల సన్న బియ్యం బియ్యం అంద చేస్తున్నట్లు తెలిపారు. బొల్లారం గ్రామం లో ఉన్న చేపల పెంపకం కేంద్రం నవీకరణ పనులకు ఒక కోటి రూ.మంజూరు చేయనున్నట్లు ప్రకటించారు. అదే విధంగా కొత్త కోట, మదనాపురం, దేవరకద్ర లో చేపల మార్కెట్ లు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

అభివృద్ధి అజెండాతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లే క్రమంలో ప్రజల సహాయ సహకారాలు అందించాలని ఆయన సూచించారు.

దేవరకద్ర శాసనసభ్యులు జి.మధు సూదన్ రెడ్డి మాట్లాడుతూ గతంలో వలె కాకుండా చేపలు 80 ఎం ఎం సైజు తక్కువ కాకుండా, ఖచ్చితమైన నంబర్ తో చేపల పై శ్రద్ధ వహించినట్లు తెలిపారు. నియోజక వర్గంలో 4 చేపల విక్రయం కు 60 శాతం సబ్సిడీతో మొబైల్ వాహనాలు అంద చేసినట్లు తెలిపారు. వెటర్నరీ ఆసుపత్రులలో మందుల సరఫరా కు చర్యలు తీసుకోవాలని, వెటర్నరీ ఆసుపత్రులను అప్గ్రేడ్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మత్స్య శాఖ డి.డి.ఖదీర్ అహ్మద్, మత్స్య శాఖ ఏ .డి. రాధా రోహిణి, ఆర్.డి.ఓ నవీన్, మార్కెట్ కమిటీ చైర్మన్ కథలప్ప, ఎం.పి.డి.ఓ శ్రీనివాస రావు, తహశీల్దార్ దీపిక, మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు లు పాల్గొన్నారు.

దేవత కద్ర మండలం లో వివిధ అభివృద్ధి కార్యక్రమాల శంఖు స్థాపన,ప్రారంభం

చేప పిల్లలు వదలిన అనంతరం దేవరకద్ర మండలం నార్లోని కుంట లో జి.పి.భవనం ను మంత్రి వాకిటి శ్రీహరి ప్రారంభించారు.

పెద్ద గోపాల్ పూర్,మీనగోయిన పల్లి, బలుసు పల్లి గ్రామం ఓపెన్ జిమ్, పార్క్ ల సుందరీ కరణ , అబివృద్ధి పనులకు భూమి పూజ చేశారు.

తర్వాత దేవరకద్ర మండలం లో ఇందిరమ్మ మోడల్ హౌస్, సహాయక ఇంజనీర్ కార్యాలయం ను ప్రారంభించారు.

## కంట్రోల్ రూం ను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్



మహబూబ్ నగర్ అక్టోబర్ 29 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్ బుధ వారం భారీ వర్షాల కారణంగా ఐడిఓసి (జిల్లా కలెక్టర్ కార్యాలయం) లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ను తనిఖీ చేయడం తోపాటు తహసిల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. భారీ వర్షల కారణం గా జిల్లా కలెక్టర్ కార్యాలయం లో గల కంట్రోల్ రూమ్ తనిఖీ చేయడం జరిగింది అలాగే మూసాపేట్ మండలం నుంచి తహసీల్దార్ లతో వీసీ తీసుకున్నారు ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రజలు ఇబ్బంది పడకుండా చెరువులు, కాలువలను పరిశీలించాలని మరియు నీరు రోడ్డు పై ప్రవహిస్తున్నపుడు రోడ్డు ను ఇరు వైపుల ప్రమాద హెచ్చరిక ఫ్లెక్సీ గాని బారికేడ్ లు గాని ఉంచి అటు వైపు ఎవరు వెళ్లకుండా తగిన విధంగా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్లను ఆదేశించారు.

## శ్రీ భవిత విద్యాలయం స్కూల్ ని రద్దు చేయాలి

**-గద్వాల జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ దానమ్మకి వినపత్రం అందజేసిన విద్యార్థి సంఘ నాయకులు**



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 29:** విద్యార్థి సంఘ నాయకులు మాట్లాడుతూ..బెడ్ రూమ్,కిచెన్ ఆల్ ఉన్న ఇంటికి స్కూల్ పర్మిషన్ ఏ విధంగా ఇస్తారు.140 మంది విద్యార్థులతో స్కూల్ యజమాని గురుకుల కోచింగ్,హాస్టల్ ను నడుపుతున్నారు. జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండల కేంద్రంలో ఉన్న శ్రీ భవిత విద్యాలయం స్కూల్ పర్మిషన్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న విద్యార్థులకు మౌలిక కావాల్సిన వసతులు అనగా ఆటస్థలం,ఆట వస్తువులు,లైబ్రరీ, బాత్రూం,ఫైర్ సేఫ్టీ,ల్యాబ్ ప్రయోగశాల ఇలా మొదలగు వసతులు ఏమి లేవు అన్నారు. గురుకులం కోచింగ్ పేరిట రెసిడెన్షియల్ పర్మిషన్ లేకుండా హాస్టల్ నిర్వహిస్తూ వేలకు వేల ఫీజులు దండుకుంటూ సీటు వచ్చినక్క అదనంగా మరొక 10,000వేల రూపాయలు ఇవ్వాలంటూ తల్లిదండ్రులను నుండి వసూలు చేస్తున్న స్కూల్ యాజమాన్యం.శ్రీ భవిత విద్యాలయం స్కూల్ యాజమాన్యాలపై కఠినమైన చర్యలు తీసుకోవాలని జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ ను కోరారు.ఈ కార్యక్రమంలో పివైఎల్ జిల్లా అధ్యక్షుడు బీరెల్లి దానయ్య, జమ్మిచేడు కార్తీక్, జగ్గిరెడ్డిపల్లి భీమేష్, ఉప్పేర్ సాయి,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లి రైతును ముంచిన వర్షం పొలాల్లో నిలిచిపోయిన నీరు

**జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆంజనేయులు గౌడ్**

**జిల్లా ఉద్యానవన శాఖ అధికారి విజయభాస్కర్ రెడ్డి**

**మండల అగ్రికల్చర్ ఆఫీసర్ మురళీధర్**

**మండల ఉద్యానవన శాఖ అధికారి కృష్ణ**

**వ్యవసాయ విస్తరణ అధికారి ఎండి సుభాన్ పాషా**



**చిన్నంబావి మండలం అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి)** చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూర్ గ్రామంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశాల మేరకు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆంజనేయులు గౌడ్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి విజయ భాస్కర్ రెడ్డి అధిక వర్షాలు, తెగుళ్ల బారిన పడి దెబ్బతిన్న ఉల్లిగడ్డ, మొక్కజొన్న, వరి పంటలను పరిశీలించారు. రైతులు దెబ్బతిన్న పంటలను చూపిస్తూ ఈ సంవత్సరం మొదటి నుండి వర్షాల కారణంగా ఉల్లిగడ్డ, మొక్కజొన్న పంటలు 60% దెబ్బతినగా ఇప్పుడు వున్న 40% పంటలు కూడా కోతకు వచ్చిన గత నాలుగు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఉల్లిగడ్డ పంటలో వేరు వ్యవస్థ భాగంలో కుళ్లిపోయిందని అలాగే మొక్కజొన్న పంటలు కూడా దిగుబడి పూర్తిగా తగ్గిపోయింది అన్నారు. ఎకరం ఉల్లిపంటకు 75 వేల నుండి లక్షకు పైగా ఖర్చు చేసిన రైతులకు ఏమి మిగలట్లేదంటూ అధికారులకు తెలియజేశారు. ఎంతో కొంత వచ్చిన పంటని మార్కెట్ కు తీసుకెళ్లిన మార్కెట్ ధరలు క్వింటాలు ఉల్లిగడ్డ 300 నుండి 600 వరకు పలుకుతుంది. కాబట్టి మార్కెట్ కు తీసుకెళ్లిన ట్రాన్స్పోర్ట్ ఖర్చు కూడా సరిపోవట్లేదంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక మంత్రి జూపల్లి కృష్ణారావు, కలెక్టర్ చొరవ తీసుకొని చిన్నంబావి మండలంలో దెబ్బతిన్న పంటలకు నష్టం పరిహారం కనీసం ఎకరకు 50,000/- రూ.లు ఇప్పించాలని అధికారులను రైతులు కోరారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆంజనేయులు గౌడ్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ పంట నష్ట తీవ్రత 33 % శాతం కంటే ఎక్కువగా ఉన్న పంటలను స్థానిక అధికారులకు క్షేత్రస్థాయి పరిశీలన చేసి రిపోర్ట్ ఇవ్వాలని వారికి ఆదేశాలు ఇచ్చామన్నారు. రిపోర్ట్ వచ్చిన వెంటనే వారు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని రైతులుకు తెలియజేశారు. అలాగే రైతు మాట్లాడుతూ గత మూడు రోజులుగా జిల్లాలో కురుస్తున్న వర్షం కారణంగా ఉల్లి రైతులు కష్టాల్లో పడ్డారు. పంట చేతికి అందే సమయంలో వర్షం ఎడతెరపి లేకుండా కురుస్తుండటంతో ఉల్లి పంటకు మజ్జిగ తెలుగు సోకి పంట నేలకు వాలిపోయింది. దీంతో ఉల్లి గడ్డ కుళ్లి పోతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. మాజీ ఉపసర్పంచ్ ఆనంద్ యాదవ్ ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆంజనేయులు గౌడ్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి విజయభాస్కర్ రెడ్డి, ఏవో మురలీధర్, మండల ఉద్యానవన శాఖ అధికారి కృష్ణ, వ్యవసాయ విస్తరణ అధికారి ఎండి. సుభహాన్ పాషా, హెచ్ఈఓ శిరీష, కొప్పునూరు గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఆనంద్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తలారి వెంకటేశ్వర్లు, డేగ ప్రసాద్, గ్రామ రైతులు, యువకులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జలదిగ్బంధంలో ముక్కిడి గుండం గ్రామ ప్రజలు

# రాకపోకలకు ఇబ్బందులు

**జిల్దార్ తిప్ప చెరువుకు వెళ్లే రహదారిలో పశువుల డొంక పైన బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి.**

**నాణ్యతగా ఉండే పూర్తిస్థాయిలో వాగుల పైన బ్రిడ్జిలను నిర్మించాలి.**

**పాలకుల నిర్లక్ష్యంతో ప్రజలు ఇక్కట్లు.**

**బి బాల పీర్ సిపిఎం పార్టీ కొల్లాపూర్ మండల కమిటీ సభ్యులు.**



**కొల్లాపూర్ అక్టోబర్ 29 ప్రజాజ్యోతి.** మండల పరిధి లోని ముక్కిడి గుండం గ్రామం గత అనేక ఏండ్లుగా జలదిగ్బంధంలో కొట్టుమిట్టాడుతున్న గ్రామ ప్రజలు పాలకులు పట్టించుకోకుండా కాలయాపన చేస్తా ఉన్నారు గ్రామస్తులతో కలిసి సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు బి బాల పీర్ వాగులను సందర్శించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రామం నలుమూలల్లో వాగులు వంకలు ఏరులై పారుతూ ఉన్నాయి గ్రామానికి రాకపోకలని పూర్తిగా స్తంభించి అనేక ఇబ్బందులు కలుగుతున్న. అధికారులు పాలకులు పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు, ఎన్నికల ముందు ముక్కిడి గుండం గ్రామానికి అనేక హామీలు వాగ్దానాలు చేయడం తప్ప ఎన్నికల అనంతరం వాటిని విస్మరించడం ఈ పాలకులకు నిత్య కృతమైందన్నారు నార్లాపూర్ ముక్కిడిగుండం పెద్దవాగు బ్రిడ్జి ఎత్తు పెంచకుండా నాసిరకమైనటి పనులతో నిర్మించిన నేడు అకాల వర్షానికి దరి కూలి బిడ్జే కూలిపోయే ప్రమాదానికి గురవుతుందన్నారు. అనేక ఏండ్లుగా ప్రజలు ఇబ్బందులు పడతా ఉన్నారు అయినా స్థానిక మంత్రివర్యులు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో వాగుల పైన బ్రిడ్జిలను పూర్తిస్థాయిలో నిర్మించి ప్రజల యొక్క ఇబ్బందులను కాపాడాలని వారి ప్రభుత్వాన్ని కోరారు. వర్షాలు వచ్చినప్పుడు వారం రోజులపాటు గ్రామానికి రాకపోకలు బంద్ అవుతాయి అనారోగ్యాల పాలై చదువులు కు విద్యార్థులు వెళ్లలేని స్థితిలో ఇబ్బంది పడుతూ ఉంటారు వ్యవసాయానికి రైతులు ఎల్లలేకపోతున్నారు గొర్ల కాపర్లు తమ యొక్క గొర్రెలను దగ్గరకి వెళ్లలేక పోతున్నారు. వేరే ఊర్లోకి పోదామంటే ప్రజలు ఊరు దాటే పరిస్థితి లేకుండా ఉంది. ఎన్నేళ్ల స్వతంత్ర కాలంలో కూడా రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంటే నేడు పాలకులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పెద్ద వాగు బ్రిడ్జిని ముందున్నా చిన్న బ్రిడ్జిని పూర్తిస్థాయిలో నిర్మించి ప్రజలకు అందుబాటు లోకి తీసుకురావాలి అని మాట్లాడారు. మల చింతల పెల్లికి వెళ్లే రహదారిలో ఉండే బ్రిడ్జికి ఇరువైపులా రోడ్డు నిర్మించాల్సిన అవసరం ఉంది. జిల్దార్ తిప్పా చెరువుకు వెళ్లే రహదారిలో పశువుల డొంక పైన బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి అనేక ఏండ్ల నుండి ఇబ్బందులు పడుతూ ఉన్నారు. ఇప్పటికైనా స్థానిక నాయకులు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే దీనిపైన స్పందించి సమస్యలను పరిష్కరించాలని ప్రజల తరపున ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో పాతావత్ మోడీ నాయక్ బాలు నాయక్ నాగ మల్లయ్య ఆడే హుస్సేన్ పాల్గొన్నారు

## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

### కోటకొండ గ్రామపంచాయతీ కార్యదర్శి చాణిక్య రెడ్డి



**నారాయణపేట నియోజవర్గం ప్రతినిధి అక్టోబర్ 29(ప్రజా జ్యోతి)** కోటకొండ గ్రామంలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఇట్టి సమావేశంలో బాలల పరిరక్షణ కమిటీ చైర్మన్,కన్వీనర్ మరియు సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.. ఇట్టి సమావేశంలో పంచాయతీ కార్యదర్శి చాణుక్య రెడ్డి గారు మాట్లాడుతూ గ్రామస్థాయిలో బాలల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేసుకొని గ్రామంలో బాల్య వివాహాల నిషేధానికి, పిల్లలపైన అఘాయిత్యాలు మొదలైనవి జరగకుండా చూసుకోవలసినటువంటి బాధ్యత ఈ కమిటీ పైన ఉన్నది అని తెలియజేసినారు.. ఇట్టి బాలల పరిరక్షణ కమిటీ చైర్మన్గా ప్రత్యేక అధికారి, కన్వీనర్ గా అంగన్వాడీ టీచర్, కమిటీ సభ్యులుగా పంచాయతీ కార్యదర్శి, ఆశా వర్కర్,మహిళా సంఘాల సభ్యురాలు, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్, యువజన సంఘాల నుంచి ఒకరు, మత పెద్దల నుంచి ఒకరు, ఎన్జీవో ల నుంచి ఒకరు, పిల్లల తల్లిదండ్రుల నుంచి ఒకరు, బాలల సంఘాల నుంచి ఒక బాలుడు,ఒక బాలికలను రొటేషన్ పద్ధతిలో ఎన్నుకుంటారు అని తెలియజేయడం జరిగింది..ఇట్టి సమావేశంలో మాజీ సర్పంచ్ విజయలక్ష్మి గారు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రభంజన్ రావు గారు, పురోహితులు పద్మనాభరావు గారు, మహిళా సంఘం సభ్యులు, పిల్లల తల్లిదండ్రులు మొదలైన వారు పాల్గొనడం జరిగింది.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బీజేపీ రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య విజ్ఞప్తి



**చిన్నంబావి, అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో కొల్లాపూర్ నియోజకవర్గ ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని బీజేపీ రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య సూచించారు. చిన్నంబావి మండలంలోని ప్రజలతో మాట్లాడుతూ, కృష్ణానది పరివాహక గ్రామాల ప్రజలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తూ, మత్స్యకారులు ఈ పరిస్థితుల్లో చేపల వేటకు వెళ్లరాదని ఆయన విజ్ఞప్తి చేశారు. వర్షాల సమయంలో ఇళ్లలోనే ఉండాలని, బయటకు అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే రావాలని సూచించారు.అలాగే విద్యుత్ స్తంభాలు, తీగలు, ట్రాన్స్ఫార్మర్లను తాకరాదని, రోడ్లపై ప్రయాణించే సమయంలో మ్యాన్ హెూల్స్, డ్రైనేజీలు, చెరువులు, వాగులు వంటి ప్రాంతాలను దాటేటప్పుడు అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పాత ఇళ్లలో నివసించే వారు, కూలిపోతున్న గోడల సమీపంలో ఉండరాదని హెచ్చరించారు.వర్షం కురుస్తున్న సమయంలో చెట్ల కింద నిలబడడం, కూర్చోవడం ప్రమాదకరం అని, చిన్న పిల్లలను వర్షంలో ఆడుకునేందుకు పంపవద్దని ఆయన ప్రజలకు సూచించారు.చిన్నంబావి మండలం పరిధిలోని ప్రతి గ్రామ ప్రజలు ప్రభుత్వ సూచనలు పాటించి, తమ భద్రతను కాపాడుకోవాలని కురువ చిన్న మల్లయ్య ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# మహిళా హత్య.. వివాహేతర సంబంధం..

### మర్డర్ కేసులో నిందితుడూ రిమాండ్



**కొల్లాపూర్ అక్టోబర్ 29 ప్రజా జ్యోతి.**
పట్టణ కేంద్రంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్పీ. గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ డిఎస్పి బుర్ర శ్రీనివాస్. ఫ్రంట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పోలీస్ అధికారి. గత రోజుల కిందట కాల్చి చంపిన గుర్తుతెలియని శవం విషయం పైన మాట్లాడుతున్న ఎస్పీ. కొల్లాపూర్ పట్టణ కేంద్రం ఇందిరా కాలనీలో కిరాయి రూమ్లో కుమ్మరి స్వర్ణలత తండ్రి గుజ్జుల బాలస్వామి వయసు 32 సంవత్సరాలు బీసీ బోయ అమ్మాయి టైలరింగ్ పనిలో ఉండేది. నేరస్తుడు విజయ్ కుమార్ కొల్లాపూర్ లో బజాజ్ ఫైనాన్స్ కంపెనీ లో డ్యూటీ చేసేవాడు. స్వర్ణలత ఇంటిదగ్గర టైలరింగ్ చేస్తూ ఉండేది. మరియు. నేరస్తుడు విజయ్ కుమార్ కు. ఇద్దరి మధ్యనా సన్నిత సంబంధాలు ఉన్నాయి. ఈ విషయంలో నేరస్తుడు లవ్ చేస్తున్నాడని ఆమెకు తెలిసి అతనితో గొడవపడి తాను లవ్వు చేసిన అమ్మాయిని మరచిపోవాలని తనను పెళ్లి చేసుకోవాలని బ్లాక్ మెయిల్ చేశారు లేదంటే వాళ్ళిద్దరూ కలసి ఉన్న ఫోటోలను నేరస్తుని తల్లిదండ్రులకు చూపిస్తానని బెదిరించినది. అలా రెండు మూడు సార్లు భయపెట్టేసరికి ఆమె వలన తనకు ఎప్పుడైనా ఇబ్బందులు ఎదురవుతాయని మనసులో అనుకోని ఆమెను ఎలాగైనా చంపి ఆమె పీడ వదిలించుకోవాలని అనుకున్నాడు. తేదీ. 8. 10.25 రోజు ఉదయం. అందాజ టైం 7:30 నుండి సమయమున మృత్యురాలు స్వర్ణలత ఫోన్ చేసి మీ బజాజ్ ఫైనాన్స్ దగ్గర ఉన్నాను అని చెప్పింది. నువ్వు ఇక్కడికి రా అని నీతో మాట్లాడాలని అన్నది. అయితే ఆమెను చంపడానికి ఇదే సరైన సమయం అనుకోని ఆమెతో నేను వస్తాను కానీ ఇక్కడ మాట్లాడడం మంచిది కాదు అన్నాడు. అక్కడి నుండి బస్సులో పెంట్లవెల్లికి బయలుదేరి అక్కడి నుండి. తన సొంత పల్సర్ బైకు నెంబర్ టీజీ.319165 గల నెంబర్ ప్లేట్ బైకు పైన స్వర్ణలతను ఎక్కించుకొని మంచాలకట్ట పుష్కర ఘాటు దగ్గరికి వెళ్లారు. మాట మాటలు జరుపుకొని మాటా మాట పెరగడంతో గొడవపడి అక్కడి నుండి ఎవరు లేని ప్లేస్ దగ్గరికి పోదామని చెప్పి. అక్కడి నుండి దగ్గరలో ఉన్న సాకలి రాముని గుట్ట పైకి వెళ్లారు. ఒక దగ్గర కూర్చొని మాట్లాడుతుండగా మాట మాట పెరగ ఆమెను ఎలాగైనా చంపేయాలని ఉద్దేశపూర్వకముతో. నేరస్తుడు ఆమె గొంతును తన కుడి కుడి చేయితో బిగ్గర నొక్కి చంపేశాడు. అప్పుడు తనమీద అనుమానం రాకుండా ఉండాలంటే ఆమెను కాలుస్తే ఎవరు ఆమెను గుర్తుపట్టకుండా ఉంటారు అనుకోని. అక్కడ నుండి మంచాలకట్ట ఊర్లోకి వెళ్లి ఒక షాపు నందు రెండు బాటిల్ పెట్రోల్ తీసుకొని ఒక అగ్గిపెట్ట తీసుకొని. అనుమానం రాకుండా ఒక సిగరెట్ కూడా తీసుకొని సంఘటన స్థలానికి చేరుకొని రెండు బాటిల్ పెట్రోలు మొత్తము స్వర్ణలతపై పోసి కాల్చి అక్కడి నుండి వెళ్ళిపోయాడు. మూడు రోజుల తర్వాత గొర్ల కాపరివాళ్లు మంచర్ల పట్ల పంచాయతీ కార్మికునికి సమాచారం ఇవ్వగా కార్మికుడు పెండ్లవెల్లి ఎస్సై రామను గౌడ్ కు సమాచారం అందించిన కార్మికుడు. ఆయన సంఘటన స్థలానికి వెళ్లి అనుమాన స్వధ మృత్తి కింద కేసు నమోదు చేశారు. తన కూతురు కనిపించడం లేదని పోలీస్ స్టేషన్ కి పేరేది చేశారు దానిని ఆధారంగా విచారణ చేపట్టిన. నిందితుని అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించారు. కార్యక్రమంలో. కొల్లాపూర్ సిఐ మహేష్. ఎస్ఐ రిషికేశ్. తదితరులు పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్ చేస్తేనే డబ్బులు డబ్బులు ఇస్తాం

### జడ్చర్లలో కనిపించని ఎమ్మార్వో.. మూడు రోజుల నుంచి నిలిచిపోయిన భూభారతి రిజిస్ట్రేషన్లు.. ఎమ్మార్వో నిర్లక్ష్య వైఖరి ఎందుకు కారణమా??




జడ్చర్ల, అక్టోబర్ 29, ప్రజా జ్యోతి మూడు రోజులుగా మండల కార్యాలయంలో భూభారతి రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడంతో కొనుగోలు దారులు, రైతులు వర్షంలో తీవ్రం నిరాశతో వెను దురగాల్సిన పరిస్థితి నెలకొన్నది. తమకు డబ్బులు అవసరం ఉన్నాయని రైతులు అడిగినా కూడా, భూమి రిజిస్ట్రేషన్ చేస్తేనే డబ్బులు ఇస్తామంటూ కొనుగోలుదారులు సమాధానమిస్తున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 22 ప్రభుత్వ భూముల వివరాల సంగ్రహణ కోసం జడ్చర్ల ఎమ్మార్వో నర్సింగరావు గత మూడు రోజుల నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఈ పనులపై నిమగ్నమై ఉన్నారు. ఎమ్మార్వో మూడు రోజుల నుండి తీరిక లేకుండా ఉన్నా కూడా ఇదే కార్యాలయంలో పనిచేస్తున్న డిప్యూటీ తాసిల్దార్ మాధవి ఏమి పని లేక ఖాళీగా కూర్చొని ఉన్నారని, ఈమె విధుల్లో చేరి దాదాపుగా రెండు నెలలు గడుస్తున్నా ఏ ఒక్కరోజు కూడా రిజిస్ట్రేషన్ లాగిన్ ఇవ్వలేదని విశ్వాసనీయ సమాచారం. ఎమ్మార్వో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వివిధ పనుల్లో నిమగ్నమై ఉన్నప్పుడు కూడా డిప్యూటీ తాసిల్దార్ కు బాధ్యతలు అప్పగించకపోవడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జడ్చర్ల ఎమ్మార్వో నర్సింగరావును వివరణ కోరగా సోమ, మంగళ, బుధవారం రిజిస్ట్రేషన్లు చేయలేదని, గురువారం చేయనున్నామని తెలియజేశారు.

### మల్దకల్ శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయ

## టెంకాయల వేలం ఖరారు

**మల్దకల్ అక్టోబర్ 29(ప్రజా జ్యోతి డివిజన్):** ఆదిశేలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో 2025-26 కు సంబంధించిన టెంకాయల వేలం, తలనీలాల వేలం దేవాలయ ఆవరణలో బుధవారం జరిగింది.టెంకాయల వేలం ఒక సంవత్సరానికి గాను మల్దకల్ కు చెందిన ఉప్పరి నరసింహులు రూ. 22,59,000 లకు దక్కించుకు న్నారు. అలాగే బ్రహ్మోత్సవాల సందర్భంగా తలనీలాలు వేలంలో మహబూబ్నగర్కు చెందిన రామన్ గౌడ్ రూ.3,17,499 లకు దక్కించుకోగా గత ఏడాది రూ. 3,05,000 పోగా ఈసారి రూ.12,499 లు ఆదాయం లభించింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవో సత్య చంద్రారెడ్డి, బీచుపల్లి ఆంజనేయ స్వామి దేవాలయం ఈవో రామన్గౌడ్, చంద్ర శేఖర రావు, దేవాలయ సిబ్బంది వాల్మీకి పూజారులు తదితరులు పాల్గొన్నారు.

## కూలిన మట్టి మిద్దె!తప్పిన ప్రమాదం!!



**నాగర్ కర్నూల్: అక్టోబర్ 29 ప్రజా జ్యోతి**
మెంథా తుఫాన్ కారణంగా కురుస్తున్న భారీ వర్షానికి మట్టి మిద్దె ఉన్నట్టుండి ఒక్కసారిగా కూలడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటన నాగర్ కర్నూల్ జిల్లా తాడూరు మండలం బలాన్ పల్లి తాండలో చోటు చేసుకుంది. మెగావత్ సోమ్లా వ్యవసాయం చేసుకుంటూ మట్టి మిద్దె ఇంట్లో నివాసం ఉంటూన్నాడు. బుధవారం కురిసిన వర్షానికి మట్టి గోడలు నానడంతో ఒక్కసారిగా మిద్దె కూలిపోయాయి. కుటుంబ సభ్యులు అప్రమత్తంగా ఉండడంతో ప్రమాదం తప్పింది.

## రక్తదానం మరొకరికి ప్రాణ దానం
### -జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్



**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 29 ప్రజా జ్యోతి**
రక్తదానం మరొకరికి ప్రాణ దానమని జిల్లా ఎస్పీ గాక్వాడ్ వైభవ్ రఘునాథ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారులతో పాటు యువకులు పాల్గొనిరక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసారు. శిబిరం లో పాల్గొన్న పోలీస్ అధికారులకు,యువకులకు ధ్రువపత్రాలను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ వెంకటేశ్వర్లు డిఎస్పి శ్రీనివాస్, ఎస్.బి సి.ఐ కనకయ్య,డిసి ఆర్బిసిఐ ఉపేందర్ రావు,నాగర్ సి.ఐ అశోక్ రెడ్డి ఆర్ఐ జగన్,ఎస్సై గోవర్ధన్,ఆర్.ఎస్ఐ గౌస్ పాషా, ప్రశాంత్,శివాజీ, పోలీస్ సిబ్బంది,పాత్రికేయులు పాల్గొన్నారు.

## మేతకోసం వెళ్లిన 12 గొర్రెలు మృతి


**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 29 ప్రజా జ్యోతి**
మేతకోసం వెళ్లిన గొర్రెలు ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులో పడి మృతి చెందిన విషాద సంఘటన నాగర్ కర్నూల్ జిల్లా తాడూర్ మండల పరిధిలోని గోవిందాయి పల్లిలో బుధవారం చోటు



చేసుకుంది. అదే గ్రామానికి చెందిన బాల జంగయ్య సుమారు 30 గొర్రెలను మేపడానికి కాలువ వద్దకు తీసుకొని వెళ్ళిన క్రమంలో రాత్రి కురిసిన అకాల వర్షానికి వాగులో 30 గొర్రెలు కొట్టుకుపోగా,ఇందులో 12 గొర్రెలు మృతి చెందగా మరో 8 గొర్రెలు కాలువలో పడి కొట్టుకుపోయాయి. గొర్రెల కాపరిని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# డిజిటల్ తరగతులను క్రమం తప్పకుండ పాటించాలి

## కేజీబీవీ తనఖీలో డీఈఓ రమేష్ కుమార్



**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 29 ప్రజా జ్యోతి**
తిమ్మాజీపేట కేజీబీవీ ని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖాధికారి ఏ.రమేష్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరిసరాలను, తరగతి గదులను,వంట గదిని పరిశీలించి విద్యార్థులు ఇచ్చే అల్పాహారం గురించి ఆరా తీశారు. పదవ తరగతి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి ఉపాధ్యాయులకు విద్యార్థులకు పలు సూచనలు చేస్తూ ఉత్తమ ఫలితాల సాధనకు విద్యాశాఖ విడుదల చేసిన 100 రోజుల ప్రణాళికను,ఖాన్ అకాడమీ నిర్వహిస్తున్న డిజిటల్ తరగతులను క్రమం తప్పకుండా పాటించాలని,10వ తరగతి,ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తీర్ణత పెంచడానికి కృషి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జిల్లా టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహులు, ఎస్.ఓ సుజాత, కేజీబివి పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## పంచాయతీ కార్యదర్శి రాజేందర్ రెడ్డి

**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 29 ప్రజా జ్యోతి**
మొంథా తుఫాను నేపథ్యంలో నిన్నటి నుండి ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తున్న వర్షాలకు గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పెద్దాపూర్ పంచాయతీ కార్యదర్శి రాజేందర్ రెడ్డి ప్రజలను కోరారు. వర్షాలకు మట్టి మిద్దెలు,పూరి గుడిసెలు, రేకుల ఇండ్లు,కాలువలు,కుంటల వంటి నీరు ప్రవాహ,ప్రభావిత పరిసర ప్రాంతాల్లోని



ప్రజలకు ఏదైనా ప్రమాదం ఉన్నదని అనిపిస్తే గ్రామంలోని కమ్యూనిటీ ప్రాంతాలు,గ్రామ పంచాయతీ భవనం, పాఠశాల,అంగన్వాడీ కేంద్రాలుకు



తాత్కాలిక పునరావాసం నిమిత్తం వెళ్లాలన్నారు.
కలుషిత నీటి ద్వారా రోగాలు వ్యాప్తి చెందకుండా మరిగించి చల్లార్చిన నీటిని తాగాలని, విద్యుత్తు సరఫరా నిలిచిపోయిన కారణాన పునరుద్దరణ నిమిత్తం విద్యుత్తు స్తంభాల అంచుకు వెళ్లరాదని, లోతట్టు ప్రాంతాల్లోకి ప్రజలు,పశువులు,గొర్రెల కాపరులు వెళ్లరాదని అన్నారు.

# భారీ వర్షాల కారణంగా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

## బిజెపి పార్టీ చిన్నంబావి మండల అధ్యక్షులు బొగ్గు కురుమయ్య

**చిన్నంబావి, మండలం అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి)**
రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి అని చిన్నంబావి మండల బిజెపి పార్టీ మండల అధ్యక్షులు బొగ్గు కురుమయ్య అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నంబావి మండల పరిధిలోని వివిధ గ్రామాలలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. కృష్ణానది పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మత్స్యకారులు ఎవరు కూడా చేపల వేటకు వెళ్లొద్దని చిన్నంబావి మండల ప్రజలకు తెలియజేశారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు ఏకధాటిగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలు ఇళ్ల నుండి బయటకు రావొద్దు అని మరియు విద్యుత్ స్తంభాలను, కరెంట్ తీగలను, ట్రాన్స్ ఫార్మర్లను తాకవద్దని రోడ్డుపై వెళ్లేటప్పుడు మ్యాన్ హెూల్స్, డ్రైనేజీని గమనించి వెళ్లాలని ఉదృతంగా ప్రవహించే చెరువులు,



వాగుల వద్దకు వెళ్ళవద్దునీ కూలిపోయే స్థితిలో ఉన్న పాత గోడలను తాకకుండా, పాత ఇళ్లల్లో ఉండకుండా జాగ్రత్తలు పాటించాలని వర్షం కురుస్తున్నప్పుడు చెట్ల కింద నిలబడటం, కూర్చోవడం చేయవద్దునీ వర్షంలో పిల్లలను ఆడుకునేందుకు పంపించొద్దు అని ఈ సందర్భంగా మండలం లోని వివిధ గ్రామాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# ఉపాధ్యాయులకు సాంకేతికతపై అవగాహన ఎంతైనా అవసరం: జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్





**గద్వాల అక్టోబర్ 29(ప్రజా జ్యోతి డివిజన్):** మారుతున్న కాలానుగుణంగా ఉపాధ్యాయులు సాంకేతికతపై అవగాహన పెంచుకొని,విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంపొందేలా పాఠాలు బోధించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు.బుధవారం గద్వాల బాలభవన్ లో విద్యాశాఖకు సంబంధించిన పలు యాప్ లు,వివిధ పోర్టల్ ల గురించి జిల్లాలోని అన్ని మండలాల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు,నాన్ టీచింగ్ ఉద్యోగులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏఐ,ఇతర టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో ప్రతి ఒక్కరూ ముందుండాలనే లక్ష్యంతో ప్రభుత్వం వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ పనితీరు మెరుగు పడేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటు న్నారని, ఉపాధ్యాయులు అందుకు అనుగుణంగా తమ విధులు నిర్వహించాలన్నారు. విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు ప్రయోగపూర్వకంగా,వారికి అర్థమయ్యే రీతిలో బోధించాలన్నారు.పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మన జిల్లా మెరుగైన స్థానాన్ని పొందేందుకు ఇప్పటికే కార్యాచరణ ప్రణాళిక రూపొందించి నందున, దాని ప్రకారం ముందుకెళ్లాలని ఆదేశించారు.తాను తరచు జిల్లాలోని పలు ప్రభుత్వ విద్యా సంస్థలను సందర్శిస్తున్నానని, విద్యార్థుల నైపుణ్యాలు పరిశీలిస్తున్నట్లు తెలిపారు. చాలామంది విద్యార్థులు సరిగ్గా చదవలేక పోతున్నారని, వారికి అర్థమయ్యే రీతిలో బోధించాల్సిన అవసరం ఉందన్నారు.విద్యార్థుల భవిష్యత్తు కెరీర్ కు ఉపయోగపడేలా పాఠ్యాంశాలు బోధించాలని, ఫలితంగా వారిలో నైపుణ్యాలు మెరుగుపడతాయన్నారు. మన రాష్ట్రం విద్యారంగంలో చెప్పుకోదగ్గ ప్రగతి సాధించేందుకు అభివృద్ధి చెందిన దేశాల్లో విద్యా వ్యవస్థ ఏ విధంగా ఉందో పరిశీలించేందుకు ప్రతి జిల్లా నుంచి ముగ్గురు ఉపాధ్యాయులను ఎంపిక చేసి త్వరలోనే విదేశాలకు పంపుతున్నట్లు తెలిపారు. విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించడమే కాక వివిధ విద్యా శాఖ కార్యక్రమాలతో ఉపాధ్యాయులకు బాధ్యతలు ఎక్కువగా ఉన్నప్పటికీ అంకిత భావంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. విద్యాపరంగా జోగులాంబ గద్వాల జిల్లా మెరుగైన స్థానంలో ఉండాలంటే ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యతగా విధులు నిర్వహించా లన్నారు. అలసత్వం వహించే వారిని ఉపేక్షించేది లేదని,శాఖా పరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ హెడ్మాస్టర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో ముద్రించిన ప్రధానోపాధ్యాయుల హ్యాండ్బుకును కలెక్టర్ విద్యాశాఖ అధికారులతో కలిసి విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి జిల్లా విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి,సెక్టోరియల్ అధికారులు శాంతిరాజు,హంపయ్య,ఎంఈఓ లు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవోకు సుర్ణ ఆదర్శ్ గౌడ్ శాలువాతో సన్మానం చేసిన సిబ్బంది



**చిన్నంబావి, మండలం అక్టోబర్ 29 (ప్రజాజ్యోతి) న్యూస్** చిన్నంబావి మండలానికి నూతన ఎంపీడీవో గా సుర్ణ ఆదర్శ్ గౌడ్ బాధితులు స్వీకరించారు గ్రూప్ వన్ లో ప్రతిభలో ఎంపికై. ప్రభుత్వ శిక్షణ పూర్తి చేసిన అనంతరం చిన్నంబావి మండలానికి నియమితు లయ్యారు అధికారికంగా పదవిలో చేరిన ఆదర్శ గౌడ్ ఎంపీఓ, గ్రామపంచాయతీ కార్యదర్శులు మరియు ఉపాధి హామీ సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్లు శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు అదే సందర్భంలో ఎంపీవో ఏపీవో మండల పంచాయతీ కార్యదర్శు లు ఉపాధి హామీ సిబ్బంది నూతన ఎంపీడీవో సుర్ణ ఆదర్శ్ గౌడ్ ఘనంగా ఆహ్వానం పలికారు అనంతరం ఎంపీడీవో ఆదర్శ గౌడ్ మాట్లాడుతూ గ్రామీణ అభివృద్ధి మరియు ప్రజల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని సేవా భావంతో మండల ప్రగతికి కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ రామస్వామి, ఏపీవో ధనుంజయ రాజు, ఈసీ వెంకటేష్, టి ఏ, మేకల గోపాల్, సురేష్, రాజేందర్ రెడ్డి, ఈశ్వర్, కంప్యూటర్ ఆపరేటర్ శివయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ కత్తి కురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు

## నల్లమల్ల ప్రాంతంలో.. భారీ వర్ష బీభత్సం

### ఉన్నత అధికారులు అప్రమత్తంగా ఉండాలి
### వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యేవంశీకృష్ణ



**నాగర్ కర్నూల్ అక్టోబర్ 29 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లో మోంథా తుఫాను నేపథ్యంలో.. భారీ వర్షాలు కురుస్తున్న సందర్భంగా నియోజకవర్గంలోని సంబంధిత ఉన్నత అధికారులు అప్రవత్తంగా ఉండి చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. బుధవారం నియోజకవర్గంలోని సంబంధిత అధికారులతో కలిసి ముంపు ప్రాంతాలైన మర్లపాటి తండాకు ట్రాక్టర్ పై వెళ్లి సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో సంబంధిత అధికారులతో కలిసి పర్యటించి పరిస్థితిని సమక్షించడం జరిగిందన్నారు. అదేవిధంగా వివిధ వాగుల్లో వరద ఉధృతిని దృష్టిలో పెట్టుకొని అధికారులు ప్రజలను అప్రవతం చేసి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. భారీ వర్షాలు నేపథ్యంలో నియోజకవర్గ ప్రజలు ఆందోళన చెందవద్దని ప్రభుత్వ పరంగా మీకు అన్ని విధాలుగా ప్రభుత్వ యంత్రాంగం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ప్రజలు కూడా సురక్షితమైన ప్రాంతాలను ఎంచుకొని అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఇప్పటికే నియోజకవర్గంలో రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్ విద్యుత్ శాఖల అధికారులు సహాయక చర్యలు ముమ్మరం చేశారని ఆయన వ్యాఖ్యానించారు. అదేవిధంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో నియోజకవర్గ ప్రజలు ఎవరు బయటికి రావద్దని శిథిల అవస్థలో ఉన్న ఇండ్లలో గాని మట్టి ఇళ్లలో గాని ఉండకుండా సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని సూచించారు. వర్షా నేపథ్యంలో విద్యుత్ స్తంభాల వద్ద దూరంగా ఉండాలని చేతులతో స్తంభాలకు తాకరాదని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో వాగులు ప్రవహిస్తున్న నదుల వద్దకి ప్రజలు వెళ్లకుండా సంబంధిత శాఖల అధికారులు హెచ్చరిక బోర్డులను పెట్టాలని ఆయన ఉన్నత అధికారులకు వివరించారు. పర్యటనలో ఉన్నత అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు